**A Free Medical Camp organized to issue DENGUE preventive medicines by Department of AYUSH in collaborations with Madanapalle Institute of Technology & Science NSS CELL & Team Admissions on 28th September 2016**

**A report**

As an emergency request from AYUSH (Government Homeo hospitals Madanapalle) through Sada Siva Prasad Vice principal Admissions, Management MITS as a part of CSR responded. In this connection NSS CELL & Team Admissions collaborated with AYUSH and distributed the preventive medicines with DENGUE fevers. The camp is to distribute 1, 00,000 medicines to the people of Madanapalle, Angallu and Kurabalakota. We identified 10 centers for distribution of medicines to the people. The centers are given below.

**MADANAPALLE**

1. Chowdesvari Kalyana Mantapam
2. NTR circle
3. Government Hospital Madanapalle
4. Guest House MITS
5. Town Bank MPL
6. Nimmanapalli circle
7. II Town police station
8. RTC BUS STAND

**ANGALLU & KURABALAKOTA**

1. Zilla Parishad School Angallu
2. Zilla Parishad School Kurabalakota

At 10’0 clock the medical camp inaugurated By Desai Tippa Reddy MLA Madanapalle .The team admissions visited various schools in Madanapalle and distributed medicines. Almost all the schools covered by Team admissions. 30 NSS Volunteers distributed the medicines with all the above centers with their teams. Totally medicines distributed to 100000 people. Angallu and Kurabalakota villagers also came and taken the medicines from the centers. Principal Dr. C. Yuvaraj appreciated all the NSS volunteers and team admissions for the valuable contribution for the health & wealth of the people.

# హోమియోపతితోనే సంపూర్ణ ఆరోగ్యం

## – మిట్స్ ప్రిన్సిపాల్ డా॥ సి.యువరాజ్



విశాలాంధ్ర– కురబలకోట : హోమియోపతితోనే విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యమని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి.యువ రాజ్, కళాశాల డాక్టర్ చెన్నయ్యలు పేర్కొన్నారు. బుధవారం ఆ కళా శాల సౌజన్యంతో మండలంలోనే అంగళ్ళు, కురబలకోట, మదనపల్లె ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, పట్టణ ప్రజలకు హోమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి మందులను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవా లన్నారు. ఎలాంటి హానికరం లేని మందులు ఇవేనని అన్నారు. వీటిని వాడటం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఎలాంటి జబ్బులు రాకుండా చూసుకోవచ్చునని వారు తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయని వారు తెలిపారు. ఈ మందులు వాడకం వలన పెద్దలతో పాటు, చిన్న పిల్లలు కూడా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సదాశివప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ రాజు, పి.ఆర్.ఓ మారుతీప్రసాద్, అసిస్టెంట్ పిఆర్ఓ సృజన్‌కుమార్‌రెడ్డి, దృపద్, దాదాపీర్, శ్రీనివాస్, శ్రీనివాసులు, మహే ష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

Activate Winc

Principal Dr.C.Yuvaraj talked about the importance of Homeopathy. The college in collaboration with the high schools of Angallu, Kurabalakota and Madanapalle distributed Homeopathy medicine. While addressing the gathering Dr.Chennaih advised to use homeopathy medicine which has no side effects, it can prevent diseases like Dengue and Malaria. Vice principal admissions Dr.Sadasiva Prasad NSS officer Dr.Raju, PRO Maruthi Prasad , Assistant PRO Srujan kumar Reddy, Drupad, Dadapeer Srinivas, Srinivasulu,, Mahesh, Ravi and others took part in this program.

# హోమియో మందులతో డెంగ్యూ రాకుండా ముందుజాగ్రత్త చర్యలు

## మదనపల్లెలో లక్షడోసుల పంపిణీ – ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకట్రామ్‌నాయక్



విశాలాంధ్ర– మదనపల్లె : హోమియో మందులతో డెంగ్యూ జ్వరాలు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టినట్లు కడప ఆయుష్ డిపార్ట్‌మెంట్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా॥ వెంకట్రామ్‌నాయక్ తెలిపారు. బుధవారం మదనపల్లె పట్టణంలో డెంగ్యూ జ్వరాలు రాకుండా నియంత్రించడంలో భాగంగా ముందస్తు చర్యలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మిట్స్ కళాశాల సహకారంతో మదనపల్లె పట్టణంలోని ప్రజలకు లక్ష డోసులు హోమియో మందులను ప్రజలకు అందించినట్లు ఆయన చెప్పారు. డెంగ్యూ రాకుండా ముందు జాగ్రత్తగా హోమియో మందులను ప్రజలంతా వేసుకోవాలని సూచించారు. పట్టణంలో 10సెంటర్లను ఏర్పాటు చేసి హోమియో మాత్రలను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని నేరుగా ఆయన పరిశీలించి పిల్లలకు మాత్రలు వేశారు. ఆయూష్ విభాగంలో సిబ్బంది కొరత వల్ల పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేని పరిస్థితుల్లో మిట్స్ కళాశాల సహకారంతో హోమియో మాత్రలను ప్రజలకు అందించినట్లు తెలిపారు. భోజనానికి అరగంట ముందుగానీ, భోజనం చేసిన అరగంట తర్వాతగానీ, పెద్దలైతే 6గోళీలు తినాలని, పిల్లలైతే 4గోళీల చొప్పున రోజుకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు రోజులు వేసుకుంటే డెంగ్యూ నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఆయూష్ విభాగంలో ప్రజలకు సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ, చికెన్‌గున్యాతో పాటు అన్నిరకాల జబ్బులకు మందులు అందుబాటులో ఉన్నాయని వీటిని రోగులు, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజలంతా డెంగ్యూ జ్వరాలు వచ్చిన అనంతరం అనారోగ్యానికి గురికావడం, ఆర్థిక ఇబ్బందులతోపాటు సమస్యలు ఎదుర్కోకుండా ముందుచూపుతో హోమియో మందులను వేసుకోవడం ద్వారా రక్షణ కవచంలా ఇది పనిచేస్తుందన్నారు. ఇంటిలోనే పిల్లలు, పెద్దలు అందరూ హోమియో మాత్రలను వేసుకోవాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఆయూష్ విభాగం హోమియో డాక్టర్ గౌరిశ్రీ, విజయ్‌కుమారి, అంగళ్ళు ఆయూష్ విభాగం వైద్యులు మహ్మద్‌రఫీ, డా॥ ఆనంద్‌రావు, రమణారెడ్డి, శివకుమార్, మిట్స్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఆయూష్ విభాగం సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



Our principal prof. Yuvaraj distributing medicines along with our clinic Doctor Dr. Chennaiah




Our NSS volunteers in action



**కురబలకోట ఉన్నత పాఠశాలలో డెంగీ నివారణకు హోమియో మాత్రలను అందిస్తున్న మిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్**

# సమష్టి కృషితోనే డెంగీ నివారణ

**కురబలకోట, న్యూస్‌టుడే:** సమష్టి కృషితోనే డెంగీ నివారణ సాధ్యమని మిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, వైద్యులు చెన్నయ్య అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం డెంగీ సీజన్ అయినందున ఆ జబ్బునుంచి రక్షణ పొందేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మదనపల్లెకు చెందిన హోమియో ప్రభుత్వ వైద్యశాల సహకారంతో మిట్స్ ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బుధవారం డెంగీ నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అంగళ్లు, కురబలకోటతో పాటు మదనపల్లె పట్టణంలోని 8కేంద్రాల్లో మాత్రలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జబ్బు వచ్చిన తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరిగి రూ.వేలకు వేలు ఖర్చు చేసుకోవడం కన్నా ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే తేలిగ్గా బయట పడవచ్చున్నారు. హోమియో మాత్రలను ఎవరైనా వాడవచ్చని ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ కె.వి.వి.రాజు, సదాశివప్రసాద్, దాదాపీర్, శ్రీనివాసులు, ద్రుపద్ సుజన్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.